# బీఆర్ఎస్ శ్రేణుల సంబురం



కురవి: పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



డోర్నకల్: గాంధీ సెంటర్‌లో సంబురాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు



గూడూరు: మండల కేంద్రంలో పటాకులు కాల్చుతూ..



నర్సింహులపేటలో..



తొర్రూరులో పటాకులు కాల్చి నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## మేనిఫెస్టోపై జిల్లా వ్యాప్తంగా హర్షం

మహబూబాబాద్, అక్టోబర్ 15: సీఎం కేసీఆర్ ఆదివారం ప్రకటించిన బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈమేరకు ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పటాకులు కాల్చి సంబురాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ.ఫరీద్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పటాకులు కాల్చి సంబురాలు చేశారు. 24వ వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న, పట్టణ అధ్యక్షుడు గద్దె రవి, ఫ్లోర్‌లీడర్ చిట్యాల జనార్థన్ పాల్గొన్నారు.

కురవి: మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి సెంటర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు కురవి ఎంపీటీసీ చిన్నం భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొణతం విజయ్ ఆధ్వర్యంలో పటాకులు కాల్చి, సంబురాలు చేసుకున్నారు. బీఆర్ఎస్ పేదల పార్టీ అని మరోసారి నిరూపితమైందని, మేనిఫెస్టోలోని హామీలతో బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయమని వారు అన్నారు. కోనేటి వీరన్న, స్వామి, కాట్యాల వీరన్న, మూకరి వెంకన్న, పిడమర్తి ఉపేందర్, సోమన్న, జానీ, రాజేందర్, సూరి, వీరభద్రం, సత్యం, పూర్ణ పాల్గొన్నారు.

డోర్నకల్: బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నున్న రమణ ఆధ్వర్యంలో డోర్నకల్ గాంధీ సెంటర్‌లో పటాకులు కాల్చి సంబురాలు జరిపారు. సీఎం కేసీఆర్ సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి పథకాల అమలుతో రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఎంపీపీ ధరంసోత్ బాలూనాయక్, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, జడ్పీటీసీ పొడిశెట్టి కమలా రామనాథం, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి సమ్మిరెడ్డి, మాజీ జడ్పీటీసీ గొర్ల సత్తిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు కాలా సురేందర్ కుమార్ జైన్, బోరగళ్ల శరత్ బాబు, బసిక అశోక్, పీఏసీఎస్ డైరెక్టర్ తవ్వ వరలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు కందుల మధు, కేశబోయిన వెంకటేశ్ పాల్గొన్నారు.

గూడూరు: బీఆర్ఎస్ పార్టీ యువనేత బానోత్ సూర్యచంద్ర, పార్టీ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, ఆకుల రమేశ్, దేశిడి మన్మోహన్ రెడ్డి, కతార్‌సింగ్, బానోత్ నర్సింహ, కోడి రవి, ఏదునూరి వెంకన్న, శివ, కత్తి వెంకన్న, రమేశ్, శ్రీహరి, యాదగిరి, హరీశ్ పాల్గొన్నారు.

నెల్లికుదురు: మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. మేనిఫెస్టో విడుదలతో ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగి ఉంటుందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పరుపాటి వెంకట్ రెడ్డి, వెన్నాకుల శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేశ్, రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కే విజయ్‌యాదవ్, బీఆర్ఎస్ యూత్ డివిజన్ నాయకుడు బండాని శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పులి రామచంద్రు, భీముడు, గొట్టిముక్కల ఆదిరెడ్డి, హెచ్ అశ్విన్, బిక్కునాయక్, గుగులోత్ శ్రీనివాస్, వీరన్న, బోజ్యానాయక్, వెంకటేశ్ పాల్గొన్నారు.



పెద్దవంగర: వలిగొండ-తొర్రూరు ప్రధాన రహదారిపై సంబురాల్లో బీఆర్ఎస్ నేతలు



కేసముద్రం: పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సింహులపేట: బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పార్టీ నాయకులు పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతోపాటు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని శ్రేణులను ఆయన కోరారు. రైతుబంధు మండల కన్వీనర్ యల్లు మధుసూదన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గుగులోత్ రవి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు హోలీనాయక్, మధురెడ్డి, అనిల్, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, వంశీనాయక్, లింగారెడ్డి, రాంరెడ్డి, విజయ్, రామన్న, రవి, సోమన్న, నగేశ్ ఉన్నారు.

తొర్రూరు: తొర్రూరులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని, ప్రస్తుత పథకాలను కొనసాగిస్తూ, కొత్త పథకాలను కేసీఆర్ ప్రకటించగా ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందని, కార్యకర్తలు బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు చెప్పారు. బీఆర్ఎస్ మండల పరిశీలకుడు గుడిపుడి మధుకర్‌రావు, పార్టీ నేతలు నకిరకంటి కొమురయ్య, ఎస్కే అంకూస్, పోసాని రాములు, ఇమ్మడి వెంకటరమణ, ఎర్ర సంపత్, ఎన్నమనేని శ్రీనివాసరావు, దొంగరి శంకర్, బిజ్జాల అనిల్, తూర్పాటి రవి, వల్లపు మల్లయ్య, దొంగరి ఉపేందర్ పాల్గొన్నారు.

పెద్దవంగర: మండల కేంద్రంలోని వలిగొండ – తొర్రూరు ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి సంబురాలను నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో పటాకులు కాల్చి సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. పార్టీ మండల ఇన్‌చార్జి గోపాల్‌రావు, పాలకుర్తి దేవస్థాన, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యాశర్మ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, పార్టీ మండల మాజీ అధ్యక్షులు యాదగిరిరావు, సోమనర్సింహారెడ్డి, సుధీర్‌కుమార్, సునీల్‌రెడ్డి, శ్రీనివాస్, జ్ఞానేశ్వరచారి, వెంకట్రామయ్య, వెంకన్న, సుధాకర్, లింగమూర్తి, వీరన్న, సోమన్ననాయక్ ఉన్నారు.

దంతాలపల్లి: మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పటాకులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. రైతుబంధు సమితి కోఆర్డినేటర్ వొలాద్రి మల్లారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధర్మరాపు వేణు, రైతుబంధు జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, తొర్రూర్ మార్కెట్ డైరక్టర్ కిశోర్‌కుమార్, సోషల్ మీడియా అధ్యక్షుడు చిల్లా రామకృష్ణ, నాయకులు బాలాజీ, సోమేశ్వర్, సురేశ్, రామనర్సు, రామ్మూర్తి పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్‌కు ప్రజలు అండగా ఉండాలని ఎంపీపీ ఓలం చంద్రమోహన్ కోరారు. జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు, బీఆర్ఎస్ నాయకులు నీలం దుర్గేశ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సట్ల వెంకన్న, కముటం శ్రీనివాస్, గుగులోత్ వీరునాయక్, వీరస్వామి, కూన భద్రాద్రి, మిట్టగడుపుల మహేందర్, తొనుపునూరి సాయి, భీమానాయక్ ఉన్నారు.

# సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

బయ్యారం : సీఎం కేసీఆర్ ఆదివారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేసిన తర్వాత ఇల్లందు ఎమ్మెల్యే, పార్టీ అభ్యర్థి హరిప్రియా నాయక్‌కు బీఫారం అందజేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలతో అభిషేకం చేశారు. కొత్తపేటలో పటాకులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. సర్పంచ్ మమత, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, రైతుబంధు జిల్లా సభ్యుడు కోండ్రెడ్డి సోమిరెడ్డి, అధికార ప్రతినిధి సంకు సత్తిరెడ్డి, ఆత్మ కమిటీ సభ్యులు ఐలయ్య, శ్రీను, వెంకటపతి, లక్ష్మణ్, శ్రీను, ఆర్వీ, కృష్ణ పాల్గొన్నారు.

### గార్ల మండల కేంద్రంలో..


గార్ల: బీఆర్ఎస్ పార్టీ ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్‌కు బీ ఫారం అందజేయడంతో మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఆదివారం ఎంపీపీ మూడు శివాజీ చౌహన్ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని, సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోతో పేదలకు మరిత లబ్ధి చేకూరనుందని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పానుగంటి రాధాకృష్ణ, ఎంపీటీసీ శీలంశెట్టి రమేశ్, మండల కో ఆప్షన్ ఖదీర్ బాబా, మండల ప్రధాన కార్యదర్శి లింగాల ఉమేశ్, పట్టణ అధ్యక్షుడు గాజుల గణేశ్, ఉత్తరయ్య పాల్గొన్నారు.



బయ్యారం: సీఎం ఫ్లెక్సీకి పాలతో అభిషేకం చేస్తున్న పార్టీ శ్రేణులు



గార్ల: గార్లలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలతో అభిషేకం



మరిపెడలో మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు

# ప్రజారంజక మేనిఫెస్టో..

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు**

మరిపెడ: సీఎం కేసీఆర్ ప్రజా రంజాకమైన మేనిఫెస్టో ప్రకటించారని జిల్లా గ్రంథాలయం చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. సీఎం కేసీఆర్ ఆదివారం విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోపై హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ కేంద్రంలోని వరంగల్ – ఖమ్మం జాతీయ రహదారిపై పటాకులు కాల్చి, గాంధీచౌక్ వద్ద ఆయన మాట్లాడారు. రేషన్‌కార్డుదారులకు సన్న బియ్యం, ఆసరా లబ్ధిదారులకు దశలవారీగా రూ.5వేల పింఛను, రైతుబంధు ద్వారా పంట పెట్టుబడులు ఏడాదికి రూ.12వేలకు పెంచి రైతన్నలకు అండగా నిలువనున్నట్లు తెలిపారు. దళితబంధు, బీసీ, మైనార్టీ బంధు పథకాల కొనసాగింపుతో మరింత సంక్షేమం చేకూరనుందని పేర్కొన్నారు. ఎంపీపీ గుగులోత్ అరుణా రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారద రవీంద్రనాయక్, పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వరరావు, పానుగోత్ వెంకన్న, దిగజర్ల శ్రీనివాస్, దేవరశెట్టి లక్ష్మినారాయణ, షేక్ హబీబుద్దీన్, ఎడెల్లి పరుశురాములు, కిషన్ పాల్గొన్నారు.